తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, డిసెంబర్ 05, 2025 | సంపుటి-1 సంచిక-352 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily

## మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలి

- నల్లవల్లి పాఠశాలను పరిశీలించిన జిల్లా నోడల్ అధికారుల బృందం
- పాఠశాలల పనితీరుపై అధికారుల బృందం పరిశీలన
- తగిన సూచనలు సలహాలు అందజేత
- జిల్లా పర్యవేక్షణ నోడల్ అధికారి ఎ.నర్సింలు

4





# భూములు కాజేసే కుట్ర

- భారీ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రణాళికలు
- రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం
- హిల్ టీపీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేసిన బీఆర్ ఎస్ నేతలు
- హాజరైన మాజీ మంత్రి గంగుల కమలాకర్, సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

3

పేరు గొప్ప
ఊరు దిబ్బలా
రేవంత్ రెడ్డి పాలన

పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే యత్నం

ఫ్యూచర్ సిటీ పేరుతో దేశంలోనే 5 లక్షల కోట్ల అతి భారీ కుంభకోణానికి ప్రణాళిక రచించిన రేవంత్ సర్కార్ కుట్ర పన్నుతుందని... ప్రజలకు మేలు జరిగే భూములను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టే ప్రయత్నం ఆపకపోతే భారీ ఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. గురువారం కాంగ్రెస్ సర్కార్ తీరుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మంత్రి గంగుల కమలాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్ చెరు బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పార్టీ నేతలు, కార్యకర్తల తో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని ఇస్నాపూర్ చౌరస్తా నుండి పాశ మైలారం పారిశ్రామిక వాడ వరకు నిరసన ర్యాలీ చేపట్టి, అనంతరం పాశ మైలారం లోని పారిశ్రామిక భూములను పరిశీలించారు.

- పటాన్ చెరు, (సిరి న్యూస్)



## భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

- స్వామివారికి డోలారోహణం
- ముగిసిన దత్త, చండీ యజ్ఞం
- సందడి చేసిన నటుడు పృథ్వీరాజ్

6

## రూపకల్పన.. పరంజాలపై అవగాహన

- క్షేత్ర సందర్శనలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

5

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు
- పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలి
- మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి
- ఓటు విలువ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2





విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలని సూచించారు. గురువారం మెదక్ పట్టణంలోని వేస్లీ హైస్కూల్ (గోల్ బంగ్లా) లో జిల్లాస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కన్వీనర్ కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యారిని విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

# విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు
- పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలి
- మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి
- ఓటు విలువ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ ప్రతినిధి:నవంబర్ 04(సిరి న్యూస్) :** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.విద్యార్థులు పుస్తకాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అలవరుచుకోవాలని సూచించారు. గురువారం మెదక్ పట్టణంలోని వేస్లీ హైస్కూల్ (గోల్ బంగ్లా) లో జిల్లాస్థాయి ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులు అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కన్వీనర్ కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యారిని విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జ్యోతి ప్రజ్వలనగావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎంచుకున్నటువంటి థీమ్,సబ్ థీమ్లు అభిరుచులకు తగ్గట్టుగా ఈ కాలానికి, మన దేశానికి అవసరమైనటువంటివిగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కేవలం సైన్స్ చదవడం కాకుండా ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని తమ జ్ఞానాన్ని ఇంకా పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.స్మార్ట్ ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నటువంటి ఏ ఐ యాప్స్ ద్వారా ఎటువంటి సమాచారాన్ని అయినా సరైన సూచనలు ఇచ్చి మనం పొందగలిగే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని మంచికి ఉపయోగించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని మంచి భవిష్యత్తు పొందాలని ఆయన సూచించారు.పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా లాంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని మన పాఠశాల విద్యార్థులందరికీ కోర్స్ మెటీరియల్ పొందే అవకాశం కల్పించిందని తమ వద్ద ఉన్నటువంటి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఉపాధ్యాయుల సహకారంతో ఖాన్ అకాడమీ ఫిజిక్స్ వాలా కి సంబంధించిన బోధన వీడియోలు వీక్షించాలని, కాలాన్ని వృధా చెయ్యరాదని, స్మార్ట్ ఫోన్ ను మంచి పనులకు ఉపయోగించాలని ఆయన అన్నారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. చేతబడులు,ఓటు విలువ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. పంచాయితీ ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకుంటే గ్రామాలు అభివృద్ధి చెడుతాయన్నారు. మద్యానికి, డబ్బుకు బానిసలు కావద్దన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లడుతూ తూ...భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తమ తమ అభిరుచి, ఆసక్తి అనుగుణంగా తమ కోర్సులు ఎంచుకొని జీవితంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.ఇందుకు గాను ఉన్న సౌకర్యాలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులని కలెక్టర్ ప్రశసించారు.ప్రదర్శన గదుల లోని ప్రాజెక్టలని.. కలెకర్ ప్రారంభించి వీక్షించారు.. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, పరికరాలను వీక్షించి విద్యార్థులతో మాట్లాడారు.ఈ కార్యక్రమం లో సైన్స్ ఫెయిర్ 425 ఇన్స్పైర్ 50 ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యా శాఖ అధికారి శంకర్ లతో పాటు ఆయా ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.



















# భూములు కాజేసే కుట్ర

- పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే యత్నం
- పేరు గొప్ప ఊరు దిబ్బలా రేవంత్ రెడ్డి పాలన
- భారీ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రణాళికలు
- రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం
- హిల్ టీపీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేసిన బీఆర్ ఎస్ నేతలు
- హాజరైన మాజీ మంత్రి గంగుల కమలాకర్, సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

**పటాన్ చెరు, డిసెంబర్ 4, (సిరి న్యూస్):** ఫ్యూచర్ సిటీ పేరుతో దేశంలోనే 5 లక్షల కోట్ల అతి భారీ కుంభకోణానికి ప్రణాళిక రచించిన రేవంత్ సర్కార్ ప్రజలకు మేలు జరిగే భూములను ప్రైవేటు వ్యక్తులకు దోచి పెట్టే ప్రయత్నం ఆపకపోతే భారీ ఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. గురువారం ఫ్యూచర్ సిటీ హిల్ టీ పీ అభివృద్ధి పేరుతో దేశంలోనే 5 లక్షల కోట్ల పారిశ్రామిక భూములను కాజేసే అతి భారీ కుంభకోణానికి ప్రణాళిక రచించిన రేవంత్ సర్కార్ తీరుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మంత్రి గంగుల కమలాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్ చెరు బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పార్టీ నేతలు, కార్యకర్తల తో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని ఇస్నాపూర్ చౌరస్తా నుండి పాశ మైలారం పారిశ్రామిక వాడ వరకు నిరసన ర్యాలీ చేపట్టి, అనంతరం పాశ మైలారం లోని పారిశ్రామిక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ... పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన రేవంత్ కాంగ్రెస్ సర్కార్ కు అభివృద్ధి శూన్యం ... కానీ వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పేర్ల మీద రాష్ట్రాన్ని లూటీ చేసేందుకు సిద్ధమైందని అన్నారు. ఫ్యూచర్ సిటీ హిల్ టీ పీ అభివృద్ధి పనుల పేరు మీద అత్యంత విలువైన పారిశ్రామిక భూములను కేవలం రిజిస్ట్రేషన్ లో కేవలం 30% కట్టి అతి విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కూడ బెట్టేందుకు రేవంత్ సర్కార్ అనుచరులకు, సోదరులతో కలిసి రాష్ట్రంలోనే భారీ కుంభకోణానికి ప్రణాళిక రచించారని దుయ్య బట్టారు. ప్రభుత్వ పరిశ్రమలకు భూములు రాష్ట్ర ప్రజలకు లబ్ధి చేకూరేలా, అభివృద్ధి జరిగేలా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా, ప్రభుత్వం పరిశ్రమలు నెలకొల్పే వారికి తక్కువ ధరకు ఇస్తుంది, లేదా బహిరంగ వేలంలో అమ్మి ఆ లాభాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగిస్తారు, కానీ ఇక్కడ అలాంటివి ఏవీ లేకుండా రేవంత్ రెడ్డి సర్కారు ఆగమేఘాల మీద నిర్ణయం తీసుకొని, చేతికి మట్టంట కుండా తనదైన శైలిలో తన అనుయాయుల తో కలిసి ప్రజల సొమ్ము అయిన పారిశ్రామిక భూములను అడ్డికి పావు షేరు గా దొరికిన కాడికి అమ్ముకొని సొమ్ము చేసుకునే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. ఈ పారిశ్రామిక భూములను తమకు అమ్మాలని గతంలో తమ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తమకు అమ్మాలని ఎంత మంది ఒత్తిడి తెచ్చినా, మార్కెట్ రేటు కంటే 200% ఎక్కువ ధర చెల్లిస్తే ఇస్తామన్న ఆంక్షలు పెట్టమని అన్నారు. ఆ సొమ్ము తో అభివృద్ధి పనులు చేయవచ్చని అన్నారు. హైదరాబాద్ మహా నగరంలో స్మశానానికి, పార్కులకు, ప్రభుత్వ ఆట స్థలాలకు, పిల్లలకు ఉపయోగపడే నిర్మాణాలకు సరైన ఖాళీ స్థలం లేక ఇబ్బంది పడుతుంటే ఫ్యూచర్ సిటీ పేరుతో ఉన్న కాస్త భూమిని కూడా భకాసురుడిల మింగేయాలని చూస్తున్నారని అన్నారు. రోమ్ నగరం తగలబడుతున్న పిడేలు మీటిన నీరో చక్రవర్తి లాగా పారిశ్రామిక రంగం, ఐటీ రంగం సరైన ప్రోత్సాహకం లేక కుదేలవుతున్నా, గుంపు మేస్త్రి మొద్దు నిద్రపోతున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చేతకాదు కానీ విలువైన భూములను అమ్ముకొని రాష్ట్ర అభివృద్ధిని ప్రైవేటు వ్యక్తులకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ అక్రమాన్ని జరగ నివ్వకుండా అడ్డుకుంటామని అన్నారు. అవసరమైతే తెలంగాణ ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , శ్రీకాంత్ గౌడ్ , తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ లలితా సోమిరెడ్డి, బాల్ రెడ్డి, ఐలాపూర్ మాణిక్ యాదవ్, పటాన్ చెరు టీఆర్ఎస్ నేతలుపాల్గొన్నారు.





# మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలి

- నల్లవల్లి పాఠశాలను పరిశీలించిన జిల్లా నోడల్ అధికారుల బృందం
- పాఠశాలల పనితీరుపై అధికారుల బృందం పరిశీలన
- తగిన సూచనలు సలహాలు అందజేత
- జిల్లా పర్యవేక్షణ నోడల్ అధికారి ఎ.నర్సింలు

గుమ్మడిదల, డిసెంబర్ 4 (సిరి న్యూస్ ): ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతులతో పాటు పని తీరుపై జిల్లా పర్యవేక్షణ అధికారుల బృందం గుమ్మడిదల మండలంలో పర్యటించారు. గురువారం జిల్లా పర్యవేక్షణ బృందం నోడల్ అధికారి నర్సింలతోపాటు సంతోష్ రాజ్, అంజయ్య బృందం గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి వీరన్నగూడ లోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులతో పాటు ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థుల విద్యా బోధన తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు శాతం ఈ విధంగా





నమోదు చేస్తున్నారని తెలుసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు బోధిస్తున్న పీరియడ్ ప్రణాళికల వాడకం ఎలా ఉందని పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న సమయంలో అభ్యాసన సామాగ్రిని వినియోగించి వారికి అర్థమయ్యే తీరులో బోధిస్తున్నారా లేదా అన్న అంశాన్ని పరిశీలించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులు ఏ విధంగా వినియోగించుకుంటున్నారని వారికి తగిన త్రాగునీటి వసతి ఉందా లేదా అని తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకుంటున్నారా లేరా అన్న అంశాన్ని పరిశీలించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసుకున్న స్కావెంజర్లు పనితీరు ఏ విధంగా ఉందని పర్యవేక్షించడం జరిగింది. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు అందజేయడం జరిగింది. ఏ బృందంలో గుమ్మడిదల పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

# డిజిటల్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**జహీరాబాద్ డిసెంబర్ 4 (సిరి న్యూస్) :** సైబర్ ప్రపంచం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజల భద్రతను కాపాడే కర్తవ్యాన్ని మరింత బలపరిచే లక్ష్యంతో, రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆద్వర్యం లో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సైబర్ మోసాలు, వాటిని నివారించే మార్గాలపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యం. ఈకార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ . పరితోష్ పంకజ్ గారి ఆదేశానుసారం ఆయన పర్యవేక్షణలో డి-4-సి సిబ్బంది నిర్వహిస్తున్న నెలవారి "సైబర్ జాగృక్తా దివాస్" లో భాగంగా ఈ రోజు జహీరాబాద్ రూరల్ పోలీసులు ఆద్వర్యం లో రంజోల్ గ్రామంలోని తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ ఫర్ గర్ల్స్ కాలేజ్ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి డిజిటల్ వాతావరణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీస్తుందని వారు స్పష్టంచేశారు. ఆన్లైన్ లావాదేవీలు పెరగడం, సోషల్ మీడియా వినియోగం విస్తరించడం వంటివి సైబర్ నేరగాళ్లకు కొత్త అవకాశాలను తెచ్చిపెట్టాయని, లోన్ అప్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, ఫేక్ ట్రేడింగ్ మొదలగున్న రకాల ప్లాట్స్ ప్రస్తుతం జరుగుతున్నట్లు తెలిపారు. అందుకే ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండటం తప్పనిసరని అనీ యస్.ఐ. యం.కాశీ నాథ్ పేర్కొన్నారు. పోలీసులు ముఖ్యంగా "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే మొదటి గంటలో 1930 హెల్ప్లైన్ కు కాల్ చేస్తే కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సమాచారం విద్యార్థులు మరియు ప్రజల్లో మంచి స్పందన వస్తోంది అని చెప్పినారు. డిజిటల్ అరెస్ట్ పేరిట మోసం, పోలీసు శాఖ ఎటువంటి సందర్భంలోనూ ఆన్లైన్ లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయదని, అలాంటి విధానాలు పూర్తిగా మోసపూరితమని హెచ్చరించారు. భయపెట్టి డబ్బు దోచుకునే ప్రయత్నాలను ప్రజలు నిర్లక్ష్యంగా తీసుకోవాలని, ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు కొనసాగనున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం ద్వారా ప్రతి ఇంటికి సైబర్ భద్రత సందేశాన్ని చేరవేయడం లక్ష్యంగా జిల్లా పోలీసులు ముందుకు సాగుతున్నారు అని తేల్పినారు. సైబర్ నేరాలపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అప్రమత్తతే ప్రధాన ఆయుధమని స్టేషను సైబర్ వారియర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ రమేష్ , పోలీస్ సిబ్బంది గోపాల్, మోహన్ నాయక్, వనజా, కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ సృజన కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.







# రూపకల్పన, పరంజాలపై అవగాహన

▪ క్షేత్ర సందర్శనలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందిన గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు

**పటాన్ చెరు, డిసెంబర్ 4, (సిరి న్యూస్):** భవన నిర్మాణంలో కాంక్రీటుకు కావలసిన ఆకారాన్ని ఇవ్వడానికి ఉపయోగించే ఫార్మ్ వర్క్ (రూపకల్పన), నిర్మాణ పనులలో ఎత్తులో ఉన్న ప్రదేశాలకు చేరడానికి, పనిముట్లు కార్మికులకు ఇవ్వడానికి ఉపయోగించే పరంజాల గురించి గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు క్షేత్ర సందర్శనలో స్వీయ అనుభవాన్ని గడించారు. వాస్తవ సమయంలో ఫార్మ్ వర్క్, స్కాఫోల్డింగ్ లపై లోతైన అవగాహనను పొందారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు అమిత్ భట్టాచార్య, తపతి తపన్విత భంజా మార్గదర్శనంలో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఐదో సెమిస్టర్ విద్యార్థులకు ఈ క్షేత్ర స్థాయి సందర్శనను ఇటీవల నిర్వహించారు. ఫార్మ్ వర్క్ పద్ధతులను స్వయంగా చూడటానికి, ఇందులో ఉన్న భాగాలను అధ్యయనం చేయడంతో పాటు వాస్తవ నిర్మాణ ప్రాజెక్టులలో ఉపయోగించే పద్ధతులను అన్వేషించడానికి ఈ క్షేత్ర సందర్శన విద్యార్థులకు ఒక ప్రత్యేక అవకాశాన్ని కల్పించింది. కలప, ప్లైవుడ్, లోహంతో సహా వివిధ రకాల ఫార్మ్ వర్కులను విద్యార్థులు పరిశీలించి, నిర్దిష్ట నిర్మాణ అవసరాల ఆధారంగా వాటిని ఎలా ఎంచుకుంటారో తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు సిద్ధాంతం, అభ్యాసం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించగలిగారు. లోడ్ బదిలీ విధానాలు, మద్దతు వ్యవస్థలు, నిర్మాణ క్రమం వంటి కీలకమైన అంశాలపై వారి అవగాహనను మెరుగుపరచుకున్నారు. ఈ ఆచరణాత్మక అనుభవం తరగతి గది అభ్యాసాన్ని బలోపేతం చేయడమే కాకుండా, భవన నిర్మాణ పరిశ్రమకు అవసరమైన ఖచ్చితత్వం, ప్రణాళిక, సాంకేతిక నైపుణ్యం పట్ల వారి అవగాహనను మరింత పెంచింది.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం

▪ అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 04(సిరి న్యూస్) :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి డిఆర్ఓ భుజంగరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ , కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్ లు ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అధికారుల పర్యటన



**తూప్రాన్ డిసెంబర్ 4 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలో గల కూరగాయల నర్సరీలను గురువారం రోజు జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారులు ప్రతాప్ సింగ్ కలిసి సందర్శించారు.. ఈ సందర్భంగా అన్ని కూరగాయ నర్సరీ యజమానులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కూరగాయల మొక్కల నర్సరీలను తెలంగాణ నర్సరీ చట్టం 2017 నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నమోదు చేసుకోవడం ప్రతి నర్సరీ యజమాని బాధ్యత అని నాణ్యమైన నారు మాత్రమే రైతులకు అందించడం ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు అదేవిధంగా అధిక దిగుబడి ఇచ్చే మెరుగైన రకాలను రైతులకు అందించేలా రోగాలు తెగుళ్ల రహితమైన ఆరోగ్యవంతమైన నారును మాత్రమే నర్సరీలు ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు నమోదు కలిగిన నర్సరీల నుంచే రైతులు నారులను కొనుగోలు చేసే విధంగా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా దిగుబడులు గుణాత్మక ఉత్పత్తి రెండూ పెరుగుతాయని వారు తెలియజేశారు.. మండల పరిధిలోని కూరగాయ నర్సరీలు నిర్వహిస్తున్న యజమానులంతా తమ నర్సరీలను తెలంగాణ రిజిస్ట్రేషన్ ఆఫ్ హార్టికల్చర్ నర్సరీస్ రెగ్యులేషన్ రూల్స్ 2017 నిబంధనల ప్రకారం ఉద్యాన శాఖలో వెంటనే నమోదు పునరుద్ధరణకు దరఖాస్తు చేయాలని సూచించబడింది లైసెన్సు లేకుండా నర్సరీ నడపడం చట్ట విరుద్ధమని గడువు ముగిసిన లైసెన్సులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రిన్యువల్ చేయించుకోవాలని యజమానులకు సూచించారు అదే విధంగా మండల పరిధిలోని కొన్ని కూరగాయల పంటలను కూడా అధికారులు ప్రత్యక్షంగా సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయళ అధికారి గంగుమల్లు టెక్నికల్ యాదగిరి ఉద్యాన అధికారి రచన గోవిందు నర్సరీ యజమానులు మరియు రైతులు పాల్గొన్నారు..

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

▪ జిల్లా వైద్యాధికారి డా. శ్రీరామ్



**మ నోహ రాబాద్, డిసెంబర్ 4. సిరి న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత డాక్టర్లదేనని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని వార్డులను పరిశీలించారు. థియేటర్, ల్యాబ్, మందులు ఉంచిన గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఏవైనా మందులు ఎక్స్పైర్ అయితే తక్షణమే వాటిని తీసివేయాలని సూచించారు. అనంతరం డాక్టర్లు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చే వారి సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా కార్యకర్తలు గర్భవతులకు అవసరమైన సేవలను అందించాలని సూచించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు పూర్తయ్య వరకు వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ హరి ప్రసాద్, డిపిఓ కోట, స్థానిక పిహెచ్ సి డాక్టర్ జోష్ణ దేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల నరసయ్య, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ర్యాలీలకు సభలకు అనుమతి తప్పనిసరి

- పదవులు వేలం వేస్తే చట్టరీత్య క్రిమినల్ కేసులు
- పోటీ చేసే అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురిచేసిన కఠిన శిక్ష
- ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**కౌడిపల్లి డిసెంబర్ 4 ( సిరి న్యూస్) :**స్థానిక సంస్థల ఎన్నికల్లో ర్యాలీలకు సభలకు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని సర్పంచ్ వార్డు సభ్యులకు వేలం నిర్వహిస్తే చట్టరీత్య క్రిమినల్ కేసులు నమోదవుతా యని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కౌడిపల్లి మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మూడవ నామినేషన్ శుక్రవారం పూర్త వుతుందన్నారు. అధికార్లు నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు అర్హత గల అన్ని పత్రాలు సమర్పించాలన్నారు. రిజర్వే షన్ అభ్యర్థులకు కుల సర్టిఫికెట్లు త్వరగా ఇవ్వాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చామ న్నారు. అభ్యర్థులందరూ నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలని ఎన్నికల ఖర్చులన్నీ నూతన బ్యాంక్ అకౌంట్ తోనే లావాదేవీలు జరగాలన్నారు . సర్పంచు,వార్డు పదవులకు లాంటి వేలం పాటలు పెట్టరాదు అన్నారు. పోటీచేసిన అభ్యర్థులను వత్తిడి తెచ్చి, భయభ్రాంతులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు బుక్ చేస్తామన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబం ధనలో తూచా తప్పకుండా పాటించాలని తెలియజే శారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసి ల్దార్ కృష్ణ ,ఎంపీ ఓ రామారావు ,ఎస్ ఐ మురళి,సి బ్బంది, ఎన్నికల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.







# త్వరలో ఇసుక బజార్ ప్రారంభిస్తాం

- సాండ్ బజార్ తో ఇసుక అక్రమ రవాణాకు చెక్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 04 (సిరి న్యూస్)** :త్వరలో మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఇసుక బజార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మె దక్ పట్టణంలో నూతనంగా నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు త్వరలో ఇసుక సమస్య తీరబోతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో సాండ్ బజార్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు. పట్టణంలోని ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు ఇసుక సమస్యను పరి ష్కరించడానికి, మంచి చవకైన, నాణ్యమైన ఇసుకను ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు అందించడానికి త్వరలోనే సాండ్ బజార్ ప్రారంభిస్తున్నామన్నారు. సాండ్ బజార్లో ఒక మెట్రిక్ టన్ ఇసుక సుమారుగా రూ 1200 లకు లభిస్తుందన్నారు. నూతనంగా ప్రారంభిం చుకోబోయే సాండ్ బజార్లో 1000 మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ ఇప్పటికే వచ్చి ఉన్నట్లు తెలిపారు. సాండ్ బజార్ త్వరగా ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సాండ్ బజార్ ఏర్పాటైన తర్వాత ఇసుక అక్రమ రవాణా నిర్మూలించ గలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధి కారులు సంజయ్ కుమార్, లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

- స్వామివారికి డోలారోహణం
- ముగిసిన దత్త, చండీ యజ్ఞం
- సందడి చేసిన నటుడు పృథ్వీరాజ్

**ఝరాసంగం డిసెంబర్ 4 సిరి న్యూస్:** ప్రకృతి అందాల మధ్య వెలిసిన బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. గురువారం త్రిమూర్తి స్వరూపుడైన దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. గత మూడు రోజులుగా నిర్వహించిన దత్త, చండీ, గాయత్రి యజ్ఞం గురువారం వేదమంత్రోచ్చార ణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణాహుతితో ముగి సింది. మధ్యాహ్నం దత్తాత్రేయ స్వామివారికి మహి ళలు భక్తులు డోలారోహణం నిర్వహించారు. జ్యోతిర్లిం గాలు, అత్రి మహాముని, అనసూయ మాత, పంచ వృక్షాలను భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహా రాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి దర్శించుకున్నారు. ప్రముఖ తెలుగు సినీ హాస్యనటుడు పృథ్వీరాజ్ దంపతులు యజ్ఞంలో పాల్గొని సందడి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమా ర్, ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు చేశారు. రాత్రికి సంస్కృతి, విశ్వ మానవ ధర్మ ప్రచార సభ నిర్వహించారు







# పౌర్ణమి వెలుగులో దత్త దర్శనం

- దత్త నామస్మరణతో దత్తగిరి
- హిందూ ధర్మం గొప్పది
- జాతీయ బిజెపి నాయకులు మురళీధర్ రావు

**ఝరాసంగం డిసెంబర్ 4 సిరి న్యూస్)** : జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లు తున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం మార్గశిర పౌర్ణమి దత్త జయంతి సందర్భంగా గురువారం భక్తి జ్యోతి, ఆధ్యాత్మిక ప్రకాశంతో కళకళలాడింది. రాత్రి పౌర్ణమి వెన్నెల పరవశంలో... నింగిలో విరజిమ్మిన తారలు భూమిపైకి దిగివచ్చి వెలుగిస్తున్నట్లుగా ఆలయ ఆవర ణంలో ఏర్పాటు చేసిన లక్షదీపోత్సవం అపూర్వ దివ్యశోభను చిందించింది. బర్దిపూర్ గ్రామమంతా పసిడివర్ణ కాంతులతో తేజోమయంగా మెరిసిపో యింది. తొలి దీపాన్ని స్వామీజీలు ప్రదీప్తం చేస్తూ, భాజపా జాతీయ నేత మురళీధర్ రావు, మఠాధిపతులు కలిసి దీపోత్సవానికి శుభారంభం చేశారు. ఆ క్షణం మొత్తం క్షేత్రం భక్తి రసధారలో తేలిపోయింది. దత్త నామస్మరణతో గగనమంతా మార్మోగగా, భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక ప్రసన్నత వెల్లివిరిసింది. దత్తాత్రేయ స్వామివారి దివ్య దర్శనం కోసం, లక్షదీపోత్సవం మహిమను అనుభవించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి కూడా భక్తులు అలయబాలయగా తరలివచ్చారు. శివలింగాకారంలో ఏర్పాటు చేసిన దీపోత్సవం భక్తుల కళ్లకు పండుగగా, మనసుకు మాధుర్యంగా నిలిచింది. వెలిగిన ప్రతి దీపం భక్తుల కోరికలు, ప్రార్థనల ప్రతీకగా ప్రకాశించింది. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు దత్తభక్తి సారాన్ని ప్రతిబింబించాయి. అనంతరం నిర్వహించిన విశ్వ మానవ ధర్మ ప్రచార సభలో ప్రేమ, సేవ, సనాతన ధార్మిక విలువల సందేశంతో భక్తి తత్త్వం ప్రతిధ్వ నించింది.



# ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచ్ కు సన్మానం



**సదాశివపేట. డిసెంబర్ 4. (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని మిలగిరి పేట గ్రామపంచాయతీ లో సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ కలిసి మిలగిరి పేట సర్పంచ్ షాబుద్దీన్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని సర్పంచును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ద్వారానే తెలిసిపోతుందన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో గ్రామాభివృద్ధి చేసుకోవచ్చని ఏకగ్రీవంగా ఎన్నుకున్న షాబుద్దీన్ కు చిరు సూచించారు.

# మాణిక్ ప్రభు మందిరంలో ఉత్సవాలు



**సదాశివపేట. డిసెంబర్ 4. (సిరి న్యూస్) :** శ్రీ మాణిక్ ప్రభు మందిరం ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు దత్త జోలి పూజ, దీపార్చన కార్య క్రమాలు నిర్వహించారు. శ్రీ భవాని లలిత మండలి వారి ఆధ్వర్యంలో దత్త దినోత్సవ హరికథ కార్యక్రమం మరియు డోలారోహణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిదానందం, ఓదెల మాణిక్ రావు, విజయకుమార్, రాజు, సుధాకర్ రెడ్డి, కృష్ణ, మనోహర్, శ్రీధర్, ప్రభు, రఘు, వెంకటేశం, రాములు, ప్రభు, కృష్ణ పంతులు, మురళి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పార్కులను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం తగదు



**రామచంద్రపురం (సిరిన్యూస్)** :కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా వనరులతో నిర్మించిన పార్కులకు తమ పేరు పెట్టుకోవాలని చూస్తున్నారు అని, రామచంద్రపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ & BRS సీనియర్ లీడర్ తొంట అంజయ్య అన్నారు. కాకతీయ నగర్ పార్క్ పేరు కు సంబంధించి జోనల్ కమిష నర్ మరియు డిప్యూటీ కమిషనర్ కు అధి కారిక వినతిపత్రం గురువారం సమర్పిం చారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ .. స్థానిక నివాసితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు, ఈ పార్క్ కు లోకల్ కార్పొరేటర్ పుష్ప నాగేశ్ యాదవ్ పేరు లేదా ఏ రాజకీయ నాయకుడి పేరు పెట్టకూడదని అన్నారు. అత్యవసరమైతే, కాకతీయ నగర్ కాలనీ స్థాపన, అభివృద్ధి కోసం పోరాడిన వెంకట్ నారాయణ మరియు సొమ్మయ్య పేర్లను పరిశీలించవ చ్చని సూచించారు. కాలనీ అభివృద్ధి కోసం నిజంగా సేవ చేసిన వారిని గుర్తించడం సరైన నిర్ణయం అవుతుందని తెలిపారు. పార్క్ కు పేరు పెట్టుకోవాలనుకునే వారు ఎవరైనా ఉంటే, వారు స్వయంగా పార్క్ అభివృద్ధి ఖర్చులను భరించాలి లేదా పూర్తి స్థాయి స్పాన్సర్షిప్ ఇవ్వాలి అన్నారు. పార్క్ కు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు లేదా కాలనీ కోసం సేవచేసిన వారి పేర్లు మాత్రమే పెట్టాలని, బ్రతికున్న వ్యక్తుల పేర్లు లేదా ప్రస్తుత రాజకీయ నాయకుల పేర్లు పెట్టకూడదు అని అయన స్పష్టం చేశారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవించి జీహెచ్ఎంసీ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## దత్త జయంతిలో పాల్గొన ఎమ్మెల్యే జీఎంఆర్





**పటాన్ చెరు , డిసెంబర్ 4, (సిరి న్యూస్) :** దత్త జయంతి ని పురస్కరించుకొని తెల్లా పూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి గ్రామంలో గల శ్రీ గురు దత్తాత్రేయ స్వామి దేవాలయం లో నిర్వహించిన జాతర మహోత్సవంలో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, పుర ప్రముఖులు, పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్దే ధ్యేయంగా

# సర్పంచ్ అభ్యర్థి బరిలో బంగారు రాములు



**మొగుడంపల్లి.నవంబర్ 04.(సిరి న్యూస్) :** మండలం జైరంగ్ నగర్ గ్రామంలో బంగారు రాములు ప్రజా సేవే లక్ష్యంగా గ్రామ అభివృద్దే ధ్యేయంగా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తూ ప్రజల మన్ననలను పొందుతు న్నాడు.ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో ప్రజాలందరితో కలిసి మెలిసి ఉంటు నిత్యం ప్రజా సేవలో కొనసాగుతూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొంటు మంచి మనిషిగా పేరున్న నాయకుడు బంగారు రాములు గారు ప్రజల్లో మంచి పట్టున్న నాయకుడు సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించి,ప్రజలకు అందుబా టులో ఉంటానని ఆయన చెపు తున్నారు..

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# క్రీడలు జీవితంలో ఒక భాగం




- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్
- అట్టహాసంగా బీఆర్ఎస్ ఎంఏ క్రీడలు ప్రారంభం

**పటాన్ చెరు, డిసెంబర్ 4, (సిరి న్యూస్) :** క్రీడలు మన సాధారణ జీవితంలో ఒక భాగమని స్థానిక శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక మైత్రి గ్రౌండ్ లో (టి ఆర్ ఎస్ ఎం ఏ) ప్రైవేట్ పాఠశాలల ఎస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి స్కూల్ లో క్రీడల కోసం గ్రౌండ్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అవి నేటి విద్యార్థుల కు ఎంతో అవసరమన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో పటాన్ చెరు ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఎంతో ఆహ్వానించ దగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, (టీ ఆర్ ఎస్ ఎం ఏ) రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల ల సంఘం రాష్ట్ర కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు సాయి తేజ, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# దత్త జయంతి సందర్భంగా భిక్షాటన



**సదాశివపేట.డిసెంబర్ 4. (సిరి న్యూస్):** లోపలి కోట శ్రీ హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు దత్త జయంతి సందర్భంగా లోపలి కోట హనుమాన్ మందిరం నుండి భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ లోపలి కోటలోని దుకాణాలు మరియు ఇంటింటికి వెళ్లి బిక్షాటన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆ పరమశివుడే దత్తాత్రేయ రూపంలో వచ్చారని భావించి భక్తులు తమకు తోచినవి ధనం, ధాన్య రూపంలో బిక్ష వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్, పోలా నిర్మల మనోహర్, గాజుల అశోక్, మునిపల్లి రామకృష్ణ, మధ్యలరమేష్, నాగారం పెంటయ్య, మునిపల్లి విశ్వనాథం, బిట్ల ప్రేమ్ కుమార్, పద్మ మల్లేశం, పద్మ గణేష్, గున్నాల శివ, బాలరాజు, పోల సతీష్ కుమార్ ,సోలాపురం నవీన్ కుమార్, సోలాపురం శ్రావణ్ కుమార్, జిలేబి కన్నా,రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పాలిటెక్నిక్, కస్తూర్బా ప్రిన్సిపల్స్




**అందోల్ డిసెంబరు 1 (సిరిన్యూస్) :** అందోల్ డివిజన్లోని మహిళ పాలిటెక్నిక్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉన్నప్పటికీ అందోల్ పిన్కోడు 502273 అయినప్పటికీ, మహిళ పాలిటెక్నిక్ కళాశాల సూచిక బోర్డ్ ల పైన, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయల సూచిక బోర్డుల పైన జోగిపేట పిన్కోడు 502270 ఉన్నప్పటికీ అందోల్ పిన్కోడు రావాల్సిన సూచిక బోర్డు పైన జోగిపేట్ పిన్కోడ్ ఎందుకు వచ్చింది. అని విద్యార్థులు అయోమయంలో ఉన్నారు, వాళ్ళ తల్లిదండ్రులు లెటర్ రాస్తే పిన్కోడ్ ఏది రాయాలి అర్థం కాలేని పరిస్థితిలో ఉన్నది. కాబట్టి దీనిపై సిరి న్యూస్ ద్వారా ఇప్పటికే మూడుసార్లు వార్త పెట్టిన ఆందోల్ , పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్ , కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తున్నారు. అంటే ఏది చేసినా మాకు అడిగే నాధుడే లేదని వారు ఇష్టానుసారంగా రెండు విద్యాలయాలకు చెందిన ప్రిన్సిపల్స్ , పట్టించుకోకపోవడంతో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే వీరి ఇద్దరి ప్రిన్సిపల్స్ పైన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని ఆందోల్ గ్రామ ప్రజలు కోరారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి



**పటాన్ చెరు, డిసెంబర్ 4, (సిరి న్యూస్) :** కాలిన గాయాలతో చికిత్స పొందుతూ ఒక మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బానూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం, గ్రామానికి చెందిన పెద్దాపురం సర్పంహా ఇచ్చిన పిర్యాదు మేరకు తమ తల్లి పెద్దాపురం పోదమ్మ (75) గారి పేరు మీద బానూర్ గ్రామములో సర్వే No. 463/ అ. లో 0.30 గుంటల వ్యవసాయ భూమి కలదు. ఆ భూమిని మా వాళ్లు అముదుగురు కలిసి మా అమ్మ పేరు మీద ఉన్న భూమిని వారి పేర్ల పైన మాకు తెలియకుండా ఈజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారన్నారు. మా అమ్మను నవంబర్ 2024 నుండి మా చెల్లెలు సుశీల మా ఇంటి నుండి తీసుక పోయినది. నా తోబుట్టువులు అయిన ఆడ బిడ్డలు అందరు కలిసి తలా కొన్ని రోజుల చొప్పున పోషించు చున్నారనీ తెలిపారు. గత నెల 20 వ తేదీన రోజున మా చెల్లెలు కంతి సుశీల కొడుకు విజయ్ నాకు ఫోన్ చేసి, గత నెలల నుండి అమ్మమ్మ మా ఇంటి నుండి అనగా ఇంద్రకరణ్ నుండి పోచారం లోని పెద్దమ్మ అయిన అమృత వాళ్ళ ఇంటికి పోయి అక్కడే ఉంటున్నదనీ చెప్పారు. తేది 13 నవంబర్ రోజున అమ్మమ్మ ను ఒక్క దానినే ఇంట్లో ఉంచి పెద్దమ్మ, పెద్ద నాన్న వాళ్ళ కొడుకు అయిన శ్రీకాంత్ లు కలిసి వారి బందువుల పెండ్లికి పోయినారు. మధ్యానం 12.00 గంటల సమయములో అమ్మ పూజ గది కి వెళ్లి అక్కడ తేనే బాటిల్ తీసుకునే సమయం లో తీసుకొనుటకు పోయి పైన సెల్ఫ్ లో ఉన్న తేనె డబ్బాను తీయు చుండగా, ప్రమాదవశాత్తు పూజ గది లోని దీపము పై తేనె డబ్బా పడగా, మంటలు చెలరేగి తన చీరకు మంటలు అంటుకొని శరీరమంతా కాలిపోయి తీవ్రంగా గాయపడింది. ఆమెను ముందుగా ఇస్నాపూర్ లోని కాకతీయ హాస్పిటల్ నందు అడ్మిట్ చేసి, ఆ తర్వాత మెరుగైన వైద్య చికిత్స కోసం కాకతీయ హాస్పిటల్ నానక్ రామ్ గూడా లోని కాంటినెంటల్ హాస్పిటల్ కు గత నెల 21 వ తేదీ నాడు తీసుక పోయి అడ్మిట్ చేసినట్లు తెలిపారు. అప్పటి నుండి కాంటి నెంటల్ హాస్పిటల్ లో చికిత్స పొందుచూ ఈ రోజు గురువారం నాడు మృతి చెందినట్లు పిర్యాదు లో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

- మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్



**గుమ్మడిదల రూరల్, డిసెంబర్ 4( సిరి న్యూస్) :** టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని గుమ్మడిదల మండల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నల్లవల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అనితకు మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలు అభివృద్ధి చెందాయి అంటే కేవలం గత ప్రభుత్వం హయాంలోనే అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాల్రెడ్డి, శ్రీనివాస్, గుమ్మడల గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దత్త జోలిలకు బిక్ష వేయడం అదృష్టం



**సదాశివపేట.డిసెంబర్ 4.( సిరి న్యూస్) :**దత్తాత్రేయ జయంతి సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ తనయుడు అభిషేక్ పాటిల్ దత్త జోలిగా వచ్చిన మహిళలకు ధనం మరియు దాన్య రూపంలో సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అభిషేక్ పాటిల్ మాట్లాడుతూ దత్త జోలిగా వచ్చిన మహిళ మణులకు బిక్ష రూపం లో వేయడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు మరియు పురుషులు పాల్గొన్నారు.





# ఎన్నికల నేపథ్యంలో అవగాహన

- మీడియా మిత్రులు ప్రజలలో ఎన్నికల పారదర్శకతపై అవగాహన కల్పించాలి
- సీఐ వెంకట రాజు గౌడ్

**నార్సింగి, డిసెంబర్ 04 (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈ నెల 14 న జరగనున్న నేపథ్యంలో స్థానిక ఎస్బీఐ బ్యాంక్ వద్ద రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల లో భాగంగా మండలాన్ని సందర్శించి, ప్రజలలో అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి సహకరించాలని, ఎవరైనా ఓటర్లకు మభ్యపెట్టడానికి మద్యం, డబ్బు పంపిణీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అలా కాకుండా స్వయంగా పట్టుకోవడానికి ప్రయత్నిస్తే గొడవలు జరిగే ఆస్కారం ఉందని, సమాచారం అందిస్తే తాము చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే వాట్సప్ గ్రూపులలో, సోషల్ మీడియాలో విమర్శించడానికి అభద్ర, పరుష పదజాలం వాడడం వల్ల గొడవలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని అన్నారు. విమర్శించాలని అనుకున్నప్పుడు భావం, భాష పై నియంత్రణ కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో కేసులలో చిక్కుకుంటే చర్యలు, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, అనవసర భావోద్వేగాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఆహ్లాదపూర్వక, శాంతి పూర్వక వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అభ్యర్థులు, నాయకులు, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని, శాంతియుత సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని కోరారు. మీడియా మిత్రులు కూడా ప్రజలలో ఓటు హక్కు వినియోగం, ఎన్నికల ఆవశ్యకత, పారదర్శకత పై ప్రజలలో చైతన్యం కల్పించాలని సీఐ వెంకట రాజు గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బీమరి సృజన, పోలీసు సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వెల్దుర్తి బీజేపీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆదర్శ్






**వెల్దుర్తి, డిసెంబర్ 04,( సిరి న్యూస్) :**వెల్దుర్తి గ్రామ సర్పంచ్ పదవికి బీజేపీ తరఫున యువ నాయకుడు దండెమ్ ఆదర్శ్ బరిలో నిలిచారు. గురువారం భారీ ర్యాలీతో తన నామినేషన్ పత్రాలను సమర్పించిన ఆయనకు గ్రామ ప్రజలు విశేష స్పందన చూపారు. నామినేషన్ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దస్ మల్లేష్ గౌడ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని అభినందించారు. దీనికితోడు, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదర్శ్ ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిశితంగా తెలుసుకుంటున్నారు. వారి సూచనలను శ్రద్ధగా విని, తాను గెలిస్తే వెంటనే పరిష్కార చర్యలు చేపడతానని హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆదర్శ్ - "మన గ్రామం అభివృద్ధి చెందాలని కోరుకునే ప్రతి ఒక్కరి ఆశయాలను నెరవేర్చడమే నా లక్ష్యం. పారదర్శక పాలన, గ్రామ శుభ్రత, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య ఎటువంటి సమస్యనైనా నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించడానికి పని చేస్తాను. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం నా ప్రాధాన్యత" అని అన్నారు. అంతేకాక, "మీ ప్రతి ఓటు విలువైనది. గ్రామంలో మార్పు రావాలంటే యువతకు ఒక అవకాశం ఇవ్వాలి. గ్రామాభివృద్ధికి నిబద్ధతతో పనిచేసే నాయకుడిగా నన్ను ఆశీర్వదించండి" అని ప్రజలను కోరారు. గ్రామం కోసం సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్న యువ అభ్యర్థి దండెమ్ ఆదర్శ్ ప్రచారం ఊపందుకుంటుండగా, గ్రామస్తుల్లో ఎన్నికల సందడి నెలకొంది.

# శ్రీ గురు పీఠంలో దత్తాత్రేయ జయంతి

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు





**శివంపేట్ డిసెంబర్ 4 ( సిరి న్యూస్) :** శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నూతనంగా నెలకొల్పిన శ్రీ గురు పీఠంలో కొలువైన శ్రీ దత్తాత్రేయ స్వామి శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్త జయంతి పురస్కరించుకొని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు పండితుల ఆధ్వర్యంలో ఘనంగా దత్త జయంతి ఉత్సవాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి జిల్లా సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎక్కడలేని విధంగా శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయాలను నిర్మించడంతో భక్తులకు భక్తి భావం కల్పించారు దైవ అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో మంచి జరగాలని భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ చిలుముల సువాసిని రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ట్రస్ట్ సభ్యులు బిక్షపతి యాదవ్ నోముల హనుమంత్ గుప్తా స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్ అన్నదాత శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేశారు వచ్చిన భక్తులకు ఆలయ పండితులు శక్తి తివారి, ఆశు తివారీ, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# 50 వేలకు మించి ఉండకూడదు



తూప్రాన్ డిసెంబర్ 4 సిరి న్యూస్) : తూప్రాన్ మండలంలో జరిగే స్థానిక సాధారణ ఎన్నికలలో భాగంగా ఎలక్షన్ కోడ్ ఉన్నందున 50 వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని డిప్యూటీ ఎన్నికల అధికారి తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రా రెడ్డి కార్యాలయంలో తహసీల్దార్లు స్పెషల్ టీంలు మరియు స్టేట్ సర్వ లెన్స్ టీంలు తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో ఎన్నికల నిబంధనలు పర్యవేక్షణ విధానా లు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ఫీల్డ్లో తక్షణ స్పందన విధానాలపై వివరంగా తెలియజేశారు ఎన్నికల సమయంలో నగదు బహుమతుల పంపిణీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలు వంటి ఘటనలపై వెంటనే స్పందించడానికి నియమించిన ప్రత్యేక బృందాలు ఎన్నికల సమయం లో ముఖ్యంగా చెక్పోస్టులు రహదారులు చౌరస్తాల వద్ద వాహనాలను వ్యక్తులను తనిఖీ చేసి నగదు బహుమతుల అక్రమ రవాణాను ఆపడం వీరి బాధ్యత మద్యం మరియు యాభై వేల కంటే ఎక్కువ నగదు సరఫరా జరగకుండా నిరోధించేందుకు ఎఫ్ ఎస్ టి ఎస్ ఎస్ టి బృందాలు పర్యవేక్షణ చర్యలు చేపడుతున్నాయని తెలిపారు మద్యం మరియు నగదు సరఫరా జరుగుతున్నట్లు గుర్తించిన సందర్భాల్లో వెంటనే ఎఫ్ ఎస్ టి మరియు ఎస్ ఎస్ టీ బృందం పట్టుకోవడం జరుగుతుంది అలాగే వ్యక్తులు తమతో 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళుతున్నట్లు గుర్తించినప్పుడు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆ మొత్తాన్ని తనిఖీ చేసి అవసరమైతే స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనల సందర్భంలో ఎఫ్ ఎస్ టి మరియు ఎస్ ఎస్ టి బృందాలు నగదు స్వాధీనం చేసుకున్న పక్షంలో సంబంధిత వ్యక్తులు ఆ నగదు తమ వ్యక్తిగత మరియు చట్టబద్ధ ప్రయోజనాల కోసం తీసుకువెళుతున్నట్లు ఆధారాలు సమర్పించి ఆర్ డి ఓ గారి వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు సమర్పించిన ఆధారాలు పరిశీలించిన తరువాత నిబంధనలకు అనుగుణంగా నగదు విడుదల చేసే ప్రక్రియను ఆర్ డి ఓ కు ఉందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారులు పోలీస్ అధికారులు ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు

# శ్రీ దత్తాత్రేయ జయంతి





తూప్రాన్ నవంబర్ 4 సిరి న్యూస్) : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం రోజు షిరిడి సాయి సేవా ట్రస్ట్ వారు నిర్వహించిన దత్త జయంతి వేడుకలో భాగంగా నగర కీర్తన ప్రభాత్ బేరి కాకడ హారతి మహాభిషేకం అష్టో అష్టోత్తర పూజ శ్రీ మహాగణపతి పూజ శ్రీ షిరిడి సాయిబాబా పూజ హారతి కార్యక్రమాలు నిర్వహించారు సాయిబాబా మందిరం పక్కనే ఉన్న కొలిసి మొక్కుతే కోరికలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ కాలభైరవ స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ షిరిడి సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు భారీ సంఖ్యలో భక్తులు ప్రజ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## అయ్యప్ప దీక్ష దారుడికి ఘన స్వాగతం
# పలికిన అయ్యప్ప స్వాములు

శివంపేట్ డిసెంబర్ 4 ( సిరి న్యూస్) :శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన సోంసాని రేవంత్ అయ్యప్ప స్వామికి ప్రియ భక్తుడు అతడు గత అక్టోబర్ 26న అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించారు. సికింద్రాబాద్ బషీర్ బగ్ అమ్మవారి దేవాలయం నుంచి ఆ ప్రాంతానికి చెందిన అయ్యప్ప స్వాములతో కలిసి రోజుకు 40 నుంచి 45 కిలోమీటర్లు చొప్పున 38 రోజులలో శబరిమాల పులిమేడు మార్గం నుంచి స్వామివారి సన్నిధికి పాదయాత్రగా చేరుకొని సన్నిధానంలో అయ్యప్ప స్వామికి ఇరుముడి సమర్పించి, స్వామివారిని దర్శించుకున్నారు. సుమారు 1300 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేశారు. అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించిన గదా స్వామి అయిన రేవంత్ 40వ రోజున తన స్వగ్రామమైన శివ్వంపేట కు చేరుకోగా శివంపేట సన్నిధానానికి చెందిన అయ్యప్ప స్వాములు అందరూ తూప్రాన్-నర్సాపూర్ ప్రధాన రోడ్డుపైకి చేరుకొని గురువారం ఉదయం 11 గంటలకు రేవంత్ స్వామి అక్కడికి రాగానే డిజె సౌండ్, పటాకుల శబ్దాలు, అయ్యప్ప స్వామి శరణు ఘోషలతో రేవంత్ స్వామికి ఘన స్వాగతం పలికారు. రేవంత్ అయ్యప్ప దీక్ష స్వామి వారి పాదాలకు పాలతో కడిగారు. అదేవిధంగా గ్రామస్తులు మహిళలు నీళ్ల బిందెల సాకాలతో ఘన స్వాగతం పలికారు. తన పాదయాత్ర సహకరించిన సన్నిధానం స్వాములకు, బషీర్ బగ్ స్వాములకు రేవంత్ అయ్యప్ప స్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వజ్జ శ్రీనివాస్, ఇసుగారి అరుణ్, శెట్టిపల్లి రాములు, వజ్జ రాజు, పంబళ్ల సందీప్, పేరు స్వాములు శేరిపల్లి నరేష్, పంబళ్ల అజయ్, గాధస్వాములు వజ్జ ప్రవీణ్, రేవంత్, వజ్జ నాగరాజు, ఇసుగారి వంశీ, గంట స్వాములు వజ్జ నిరంజన్, కాంలేగారి శ్రీనివాస్, జోగిని నవీన్, వంజరి సాయి, వారాల సాయి, తన్నీరు గణేష్, పంబళ్ల రాము, కత్తి స్వాములు కుమ్మరి బాలాజీ, బాల్కంపేట మహేశ్, వంజరి శ్యామ్, కాన్నే స్వాములు వజ్జ శ్రవణ్, మీనాజీ పేట ధన్ రాజ్, ఇసుగారి కార్తీక్, సదాల శివుడు, సోంసాని నాగరాజు, పంబళ్ల హర్షిత్ లతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు, సాధారణ స్వాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మసాయిపేట బీఆర్ఎస్
# బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నామినేషన్

- దప్పు చప్పులతో పట్టణ కేంద్ర లో భారీ ర్యాలీ



చేగుంట, మసాయిపెట్ డిసెంబర్ 04) :మండల కేంద్రమైన మసాయిపేట లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గా చిట్టీమిల్ల నాగరాజు,తమ నామినేషన్ను దాఖలు చేశారు. గురువారం తన నివాసం నుండి స్థానిక తాసిల్దార్ కార్యాలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, టపాసులు పేలుస్తూ ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆశీస్సులతో పట్టణాన్ని ఆదర్శ పట్టణముగా , పట్టణాభివృద్ధికి విశ్వాస సేవలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అ ధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు డి, శ్రీనివాస్,మటన్ పవన్, సర్గం రమేష్, స్వామి, రమేష్, మహేష్, బాబు దశరథ, సంతోష్ కుమార్, దుర్గ స్వామి,నహిని శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్
# ప్రత్యేక తనిఖీలు

**నార్సింగి, డిసెంబర్ 04 (సిరి న్యూస్) :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతి పూర్వకంగా, ఓటర్లకు ప్రలోభాలకు గురి చేయకుండా సజావుగా సాగడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల సాధారణ పరిశీలకులు భారతి లక్పతి బాయి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మండలం లో నామినేషన్ ప్రక్రియను పర్యవేక్షించిన సందర్భంగా ఎన్నికలు పారదర్శకంగా శాంతియుతంగా సజావుగా సాగడానికి ఓటర్లకు ప్రలోభాలకు గురి చేయకుండా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని అప్పట్లో ఆదేశించారు. వారి ఆదేశానుసారం, ఎన్నికలు సజావుగా జరగడానికి తీసుకుంటున్న చర్యలలో భాగంగా మండలానికి ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ను ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ సభ్యులైన స్థానిక ఆర్.ఐ శ్రీధర్, ఏఎస్ఐ మిస్బాహ్ ఉద్దీన్ లు మండల పరిధి లోని జాతీయ రహదారి 44 పై వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయగా స్క్వాడ్ టీమ్ వీడియో గ్రాఫర్ వేణు తనిఖీని చిత్రీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రత్యేక ఎన్నికల నోటిఫికేషన్ కోడ్ అమలులో ఉందని, అందులో భాగంగానే ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున ఎవరైనా సరైన పత్రాలు లేకుండా పరిమిత 50 వేలకు మించి నగదు కలిగి ఉంటే ఆ డబ్బును సీజ్ చేస్తామని, సరైన పత్రాలు సమర్పించిన అనంతరం డబ్బును రిలీజ్ చేస్తామని అన్నారు. అభ్యర్థులు ఎన్నికల చట్టానికి లోబడి నడుచుకోవాలని అన్నారు. ఓటర్లకు, ప్రత్యర్థులకు ప్రలోభాలకు గురి చేసినా, బెదిరింపులకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- కొప్పుల పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జీడిపల్లి శోభ,నర్సింహా రెడ్డి



**చేగుంట/మసాయి పెట్ డిసెంబర్ 4,సిరి న్యూస్) :** తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కొప్పుల పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి జీడిపల్లి శోభ, నర్సింహారెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా మసాయి పెట్ మండలం కొప్పుల పల్లి గ్రామానికి చెందిన జీడిపల్లి శోభ బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా సర్పంచ్ స్థానానికి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తన మద్దతు దారులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో డప్పు చప్పుళ్ల మధ్య ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు కిషన్ గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత




**తూప్రాన్ డిసెంబర్ 4 సిరి న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో బైపాస్ హైవే పైన గురువారం రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని పట్టుకున్న తూప్రాన్ పోలీసులు లారీలో 28 టన్నుల రేషన్ బియ్యాన్ని లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు బియ్యం అక్రమ రవాణా సంగారెడ్డి జిల్లా పాశమైలారం నుండి మహారాష్ట్రకు తరలిస్తున్నట్టు వాహనాల తనిఖీలు నిర్వహించిన తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు

# కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ



- నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో డీఎస్పీ
- శుక్రవారం చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు వచ్చే అవకాశం
- ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు
- టోకన్లు ఇచ్చి క్యూలో నిలబెట్టి
- ఇబ్బంది పడుతున్న నామినేషన్ వేసే అభ్యర్థులు
- సహకరించాలన్న అధికారులు

**కౌడిపల్లి డిసెంబర్ 4 ( సిరి న్యూస్) :** మూడో విడత నామినేషన్లలో భాగంగా గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని ఎంపీడీవో కార్యాలయం లో ప్రక్రియ కొనసాగుతోంది రెండవ రోజు మొదటి రోజు కంటే ఎక్కువ నామినేషన్లు వేయడానికి తరలివచ్చారు ఈ సరళిని నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ లు వేరువేరుగా పరిశీలించారు. అధిక మొత్తంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయడానికి అభ్యర్థులు రావడంతో సాయంత్రం ఐదు దాటిన బారులు తీరారు ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ కృష్ణ ఎస్సై మురళి అభ్యర్థులకు టోకెన్లు అందించారు గడిచిన దీంతో రాత్రి పది గడిచినప్పటికీ అభ్యర్థులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు నామినేషన్ల స్వీకరణ మందకోడిగా సాగుతుందని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడ్డారు ఇదిలా ఉంటే శుక్రవారం చివరి రోజు అధిక మొత్తంలో నామినేషన్లు వచ్చే అవకాశం ఉంది అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి త్వరితగదిన నామినేషన్ల స్వీకరణ చేయాలని పలువురు కోరుతున్నారు..



## బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా శీనువాస్



**చేగుంట /మసాయి పెట్ డిసెంబర్ 04) :** మాసాయిపేట మండల కేంద్రంలోని స్టేషన్ మాసాయిపేట్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా ఎర్వ శీను అలియాస్ స్టేషన్ శీను తమ నామినేషన్ను దాఖలు చేశారు. అనంతరం ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎర్వ శ్రీనివాస్ అలియాస్ స్టేషన్ శీను మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే స్టేషన్ మాసాయిపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామముంగా, ఆభివృద్ధికి,విశ్వాస సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వర్, లక్ష్మణ్, రాములు, జాఫర్, నర్సింగరావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని గ్రామాలు ఏకగ్రీవం కావాలి



■ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**తూప్రాన్ డిసెంబర్ 4 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా గురువారం రోజు తూప్రాన్ లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి 14 గ్రామాలలో ఏకగ్రీవం అయ్యేలా కష్టపడాలని మండలంలోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పాలి మన దేశం కోసం మన సైనికులు ఏ విధంగా రాత్రి పగలు మన రక్షణ కోసం మంచు కుండలపైన కష్టపడి నిలబడతారో మనం కూడా మన కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల వలె కష్టపడి పార్టీని గెలిపించాలని ప్రతి గ్రామంలో ఏకగ్రీవం అయ్యేలా ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి ఇందిరమ్మ ఇల్లు ఉచిత బస్సు ప్రయాణం రేషన్ కార్డ్ కొత్త పింఛన్లు సన్న బియ్యం ఇందిరమ్మ చీరలు మన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలు అభివృద్ధి ముఖ్యంగా యువ నాయకులే బరిలో నిలుచుంటున్నారు కాబట్టి వారికి రాత్రింబవలు అండగా నిల్చుని ప్రచారంలో భాగంగా అన్నివేళల సహకరించాలని నర్సారెడ్డి సూచించారు సమావేశంలో పాల్గొన్న నాయకులు పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి నాగులపల్లి మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి విశ్వరాజ్ మల్లేష్ నాయకులు పాల్గొన్నారు

# రెండవ రోజు కొనసాగిన వార్డు మెంబర్ల సర్పంచుల నామినేషన్లు




**కొల్చారం డిసెంబర్ 4 ( సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్ల అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు మీడియాకు సైతం నో పర్మిషన్ అబ్దుల్ గారు వస్తారు పెద్ద స్థాయి అధికారులు వస్తారు మాకు ఏమైనా ఇబ్బందులు అవుతాయంటూ ప్రెస్ మీడియా ఎలక్ట్రానిక్ అందరికీ నో పర్మిషన్ దీనికి తోడు వివరాలు రాసి తొమ్మిది గంటలు అయినా ఎందరు నామినేషన్ వేశారు వివరాలు వెల్లడించడంలో అధికారులు విఫలం కావడంతో సమాచారం కోసం ఇబ్బంది పడ్డారు ఎన్నికలకు సంబంధించిన వార్డు మెంబర్లు సర్పంచులు ఏఏ గ్రామాల నుండీ ఎంతమంది వేశారన్న సమాచారం రాకపోవడంతో తెలిసిన అభ్యర్థులు తెలపడంతో కొంత వివరాలు బయటకు వచ్చాయి ప్రజాస్వామ్యంలో సమాచారం ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంటుంది ఎందుకలా వేల అభ్యర్థులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు ఎన్నికల ఫామ్ ఎలా నింపాలు నిబంధనలు తెలియకపోవడంతో అభ్యర్థి మాత్రమే లోపలికి వెళ్లే అవకాశం ప్రభుత్వం కల్పిం చింది కుక్కర్ వెంబడ వెళ్ళవద్దు నిబం ధన మరి కఠినం చేసేశారు శుక్రవారం చివరి రోజు కావడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా మీడి ఉన్నయాకు అనుమతి ఇవ్వాలని అఖిల పక్షాల నాయకులు కోరుకుంటున్నారు మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన నెల్లి రాజు అప్పాజీపల్లి గ్రామ పనికి చెందిన నాయిని వెంకట్ గౌడ్ తదితర గ్రామాల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు..

# అంగరంగా వైభవంగా దత్త జయంతి వేడుకలు



**పెద్ద శంకరంపేట్: డిసెంబర్ 4 సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట గ్రామంలోని శ్రీ మాణిక్య ప్రభు దేవాలయంలో దత్త జయంతి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ పురోహితులు, భజన మండలి సభ్యులు ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించగా, స్వామివారి దర్శనానికి ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. మహోత్సవాల సందర్భంగా దేవాలయ ప్రాంగణం రంగురంగుల పుల తోఅలంకరించారు.. భక్తులు “దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా” నామ స్మరణ తో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అన్నదాన కార్యక్రమం లో భక్తులు మహిళలు, యువత, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం దత్తాత్రేయ స్వామి పల్లకి సేవ భజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ గాండ్ల సర్వేశ్వర్, తమ్మలి దయానంద్, గాండ్ల సత్యం, బాయ్ కాడి కాంతం, అన్నారం బ్రహ్మం, అన్నారం నరసింహాచారి, రంగరి ప్రశాంత్, గొట్టి ముక్కుల శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, దత్తు తదితరులు పాల్గొన్నారు..

## నామినేషన్ కేంద్రలను పర్శిలించిన తూప్రాన్ డీస్పీ



**మసాయి పెట్ డిసెంబర్ 04, సిరి న్యూస్) :** మసాయి పెట్ మండలంలోని , నామినేషన్ కేంద్రాలను మండల అభివృద్ధి అధికారి విగ్నేశ్వర్, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నామినేషన్ స్వీకరణ కేంద్రంలోకి అభ్యర్థి తో పాటు మరో ఇద్దరినీ మాత్రమే అనుమతించాలని, అలాగే నామినేషన్ కేంద్రలకు వచ్చే వాహనాలు 100 మీటర్ల దూరంలోనే ఆపేయాలని ఆదేశించారు.అభ్యర్థులకు నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్న హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని, ఏలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి, ఎస్ ఐ 2,బిక్య నాయక్, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, హెడ్ కాన్స్టే బుల్ సత్యయ, వెంకటేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే మెరుగైన ఫలితాలు



**అల్లాదుర్గం.. సిరి న్యూస్ (డిసెంబర్ 4) :** విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళితే మెరుగైన ఫలితాలు పొందవచ్చని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య సూచించారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్భంగా రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాల కోసం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ప్రత్యేక క్లాసులు ఏర్పాటుచేసి విద్యార్థులకు బోధించారు.. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంగా చదివినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్య తోనే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రతి విద్యార్థి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. వచ్చే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శ్యామ్ రావు, శివ కుమార్, తదితరులు ఉన్నారు.

# గ్రామస్తులకు అవగాహన సదస్సు

**చేగుంట డిసెంబర్ 04 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్, ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అనంతసాగర్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ రాజా గౌడ్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల లో ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని, ఎవరైనా ఓటర్లకు మభ్య పెట్టడం, మద్యం, డబ్బు పంపిణీ చేసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వాట్సప్ గ్రూపులలో, సోషల్ మీడియాలో ప్రజలకు రెచ్చగొట్టే ప్రసంగాలు, పెట్టిన సంబంధిత గ్రూప్ అడ్మిన్ , పెట్టిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎన్నికల సమయంలో కేసులలో ప్రజలు చిక్కుకుంటే భవిష్యత్తు లో, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, అనవసర భావోద్వేగాలకు గురై జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. . ఈ కార్యక్రమంలో ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి, అభివృద్ధి చేసి చూపిస్తా



**చేగుంట డిసెంబర్ 04,సిరి న్యూస్) :** చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన, కొండి మల్లేశం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ తనను ఆశీర్వదించండి, అభివృద్ధి చేసి చూపిస్తానంటూ, అన్నారు,గ్రామంలో ప్రధానమైన సమస్య మంచినీరు, నిరుద్యోగ సమస్య, తనను గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించినట్లయితే గెలిచిన వెంటనే ప్రతి ఇంటికి నీళ్లు వచ్చేటట్లు చేస్తా అని, యువతకు గ్రామంలో ఉన్న కంపెనీలో ఉపాధి కల్పించడమే దేయమని, గ్రామంలో ప్రధాన వీధుల కుండా దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలుపుతానని, ప్రజకు ప్రజలకు విశ్వాస సేవలు అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ,